మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 67
పేజీలు : 3

గురువారం
25.09.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## గ్రూప్-1 తీర్పుపై డివిజన్ బెంచ్ స్టే




**టి మీడియా, సెప్టెంబర్ 24 ,హైదరాబాద్ :** గ్రూప్-1 మెయి న్స్ పరీక్ష పేపర్లను తిరిగి మూల్యాంక నం చేయాలని లేనిపక్షంలో తిరిగి పరీక్షలను నిర్వహించాలంటూ సింగిల్ జడ్జి వెలువరించిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన అప్పీళ్లపై బుధవారం హైకోర్టు విచారణ చేపట్టింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై డివిజన్ బెంచ్ స్టే విధించింది. విచారణను వచ్చే నెల 15వ తేదీకి వాయిదా వేసింది హైకోర్టు డివిజన్ బెంచ్.గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలో 719 మంది అభ్యర్థులు ఒకే రకమైన మారులు సాధించడం, అభ్యర్థుల సంఖ్యలో వ్యత్యాసంపై టీజీపీఎస్సీ ఇచ్చిన వివరణను సింగిల్ జడ్జి పరిగణనలోకి తీసుకోలేదని, కోఠి మహిళా కాలేజీలో పరీక్ష రాసిన అభ్యర్థుల్లో 14.8% మంది టాప్-500 మందిలో ఉన్నారనేందుకు ఆధారాలు లేవని పిటిషన్‌లో పేర్కొన్నారు. భువనగిరి మండలం నందనం గ్రామానికి చెందిన పరమేశ్ మట్టా, మరో 221 మంది అభ్యర్థులను ప్రతివాదులుగా చేర్చిన ఈ పిటిషన్‌పై హైకోర్టు డివిజన్ బెంచ్ విచారణ చేపట్టింది.

## మళ్లీ జీవం పోసుకున్న

# బతుకమ్మకుంట

## 35 ఏళ్ల తరువాత విముక్తి



### 26న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం

**టీ మీడియా , సెప్టెంబర్ 24, హైదరాబాద్ బ్యూరో :** హైదరాబాద్ మహానగరంలో అక్రమార్కుల చెరలో చిక్కి శల్యమైన బతుకమ్మకుంట 35 ఏళ్ల తర్వాత మళ్లీ జీవం పోసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి దిశా నిర్దేశంలో హైడ్రా బతుకమ్మకుంటను శరవేగంగా పునరుద్ధరించింది. సుమారు రూ. 7 కోట్ల వ్యయంతో 5 ఎకరాల విస్తీర్ణంలో బతుకమ్మకుంటను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దింది. ఈ నెల 26న సీఎం రేవంత్ రెడ్డి బతుకమ్మకుంటను ప్రారంభించనున్నారు. అనంతరం అక్కడే జరిగే బతుకమ్మ వేడుకలలో పాల్గొంటారు. స్థానిక మహిళలు ఇక నుంచి అక్కడే బతుకమ్మ ఆడుకోవడంతో పాటు పరిసర వాసులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేలా హైడ్రా ఏర్పాట్లు చేసింది. .పూలతో అలంకరించిన తోటలు, పచ్చిక బయళ్లు, నడక మార్గాలు, కూర్చునే ప్రదేశాలు, విద్యుత్ వెలుగులతో బతుకమ్మకుంట ఇప్పుడు ఆహ్లాదకర వాతావరణ ప్రాంతంగా మారింది. దశాబ్దాల తర్వాత మళ్లీ జీవం పోసుకున్న ఈ కుంట స్థానిక ప్రజలకు సేదతీరే ప్రదేశంగా మారనుంది. ముఖ్యంగా మహిళలు ఇకపై ప్రతి ఏడాది బతుకమ్మ వేడుకలను ఇక్కడే జరుపుకునే అవకాశం ఉండటంతో, ఈ ప్రదేశం సాంస్కృతిక కేంద్రంగానూ అవతరించనుంది

**హైడ్రా చర్యలతో...** హైదరాబాద్‌లోని చారిత్రక బతుకమ్మకుంట దశాబ్దాలుగా సాగిన ఆక్రమణల కారణంగా క్రమంగా అదృశ్యమవుతుందనే పరిస్థితి తలెత్తింది. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సమస్యపై స్థానికుల నిరసనలు, పర్యావరణ సంఘాల ఆక్షేపణలు పెరుగుతూనే వచ్చాయి. చివరికి హైడ్రా అధికారులు సమస్యను పట్టించుకుని న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సిటీ సివిల్ కోర్టులో దాదాపు నెల రోజులపాటు సుదీర్ఘంగా విచారణ కొనసాగింది.బతుకమ్మకుంటను ఇలా చేస్తారని ఎవరూ ఊహించలేదు. ఇంతలా అభివృద్ధి చేసినందుకు చాలా కృతజ్ఞతలు. ఎన్నో సమస్యలు ఉండేవి. ఒక సందర్భంలో ఇల్లు అమ్మేసి వేరే ఎక్కడికైనా వెళ్లాలి అని అనుకున్నాం. కానీ బతుకమ్మ కుంట అభివృద్ధితో సంతోషంగా ఉన్నాము. కొన్ని నెలల క్రితం చాలా దారుణమైన పరిస్థితులు ఎదుర్కొన్నాం. ప్రభుత్వానికి, రేవంత్‌రెడ్డికి, హైడ్రాకు ధన్యవాదాలు" - స్థానికురాలు ఆధారాలతో కుంటను రక్షించాల్సిన అవసరాన్ని హైడ్రా వివరిస్తూ న్యాయస్థానంలో బలమైన వాదనలు వినిపించింది. మరోవైపు, కొందరు ఈ చెరువు తమ వ్యక్తిగత భూమని పేర్కొంటూ కోర్టులో పిటిషన్లు దాఖలు చేయడం ఆశ్చర్యానికి గురిచేసింది. విచారణ అనంతరం కోర్టు ప్రభుత్వ వాదనలకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ చర్యలతో చెరువును కాపాడి మళ్లీ పునరుజ్జీవం పొందడానికి కృషి చేశామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు.

### కుంటపై మట్టి పోసి పూర్తిగా పూడ్చివేయడం

బతుకమ్మకుంట పునరుద్ధరణపై మాజీ ఎంపీ వి. హనుమంతరావు ఆనందం వ్యక్తం చేశారు. చిన్నతనంలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఈ కుంటలో ఆడుకున్న జ్ఞాపకాలు తనకు ఉన్నాయని ఆయన గుర్తుచేసుకున్నారు. కాలక్రమంలో అభివృద్ధి పేరుతో కుంటపై మట్టి పోసి పూర్తిగా పూడ్చివేయడం దురదృష్టకరమన్నారు. ఒకప్పుడు జీవంతో నిండిన బతుకమ్మకుంటను క్రమంగా ఆక్రమణలతో నాశనం చేశారని తెలిపారు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఐదు నెలల్లోనే పునరుద్ధరించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకేకాకుండా భవిష్యత్తరాలకు కూడాఅమూల్యమైన బహుమతిఆయన పేర్కొన్నారు. మాయమైపోయిన చెరువును మళ్లీ పునర్నిర్మించడం దేశంలోనే మొట్టమొదటి సారని, అందుకు చాలా సంతోషంగా ఉందని బెంగళూరుకు చెందిన విమోస్ టెక్నాలజీ సంస్థ ప్రతినిధి సుమోయ్ అన్నారు. ప్రారంభంలో ఇక్కడ నీటి ఊట ఉండటంతో సహజ చెరువుల తలపును సృష్టించడం సులభమైందన్నారు. గతంలో దాదాపు 15 ఎకరాలు చెరువు ఉన్నట్లు తెలిసింది. ఇప్పుడు నిర్మాణం చేసిన చెరువు ప్రాంతం కొంతమంది మాత్రమే తమదని ప్రతిపాదించినట్లు తెలిపారు.

### కాబోయే టీచర్లకు...

# చదువు చెప్పే వారే కరువు

## డైట్ కళాశాలలో.. 16 మంది అధ్యాపకులు

- కావాల్సింది 286 మంది




**టీ మీడియా,సెప్టెంబర్ 23,హైదరాబాద్ బ్యూరో :** ఉద్యోగాల భర్తీ విషయంలో తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం సర్వసాధారణంగా మారిపోయింది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. దీనివల్ల విద్యార్థుల బోధనకు ఆటంకం ఏర్పడడమే కాకుండా ఉపాధ్యాయుల పదోన్నతులూ నిలిచిపోయాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యా కళాశాలలైన జిల్లా విద్యా శిక్షణ సంస్థలు (డైట్‌లు) నిర్వీర్యమైపోయాయి. దశాబ్దంన్నర కాలంగా వాటిల్లో శాశ్వత అధ్యాపకులను నియమించకుండా విద్యాశాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఫలితంగా డీఈడీ అభ్యర్థులకు పాఠాలు బోధించేది కేవలం సాధారణ? అధ్యాపకులే కాదు. కొన్ని కాలేజీల్లో ప్రిన్సిపాళ్లూ కూడా లేని దుస్థితి.రాష్ట్రంలోని పది ప్రభుత్వ డైట్ కళాశాలల్లో 286 శాశ్వత అధ్యాపకులకుగాను కేవలం 16 మందే ఉండటం విశేషం. ప్రస్తుతం 270 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కొన్ని చోట్ల ప్రభుత్వ పాఠశాలల నుంచి గెస్ట్ లెక్చరర్లు, ఉపాధ్యాయులను డిప్యుటేషన్ పై నియమించి పాఠాలు బోధిస్తున్నారు.

### అయినా భర్తీ చేయరా ?

తెలంగాణ ప్రభుత్వ ఉపాధ్యాయులకు సంబంధించిన ఏకీకృత సర్వీస్ నిబంధనల సమస్య కారణంగా డైట్, బీఈడీ కళాశాలల్లో ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాల్సిన సుమారు 70 పోస్టులు చాలా కాలంగా ఖాళీగా ఉన్నాయి. ఒకవైపు పదోన్నతులు ఇవ్వకుండా మరోవైపు 30% కింద నేరుగా నియామకాలు చేపట్టకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తూ వచ్చింది. ఈ జాప్యం వల్ల ఉపాధ్యాయుల పదోన్నతుల కల నెరవేరకపోగా ఆయా కళాశాలల్లో బోధనకు అవసరమైన సిబ్బంది లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. **కేంద్రం జోక్యం చేసుకోవంతో ...** ఉపాధ్యాయ ఖాళీల సమస్యపై కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించినప్పుడు మాత్రమే తెలంగాణ ప్రభుత్వం జీఏ జారీ చేసింది. 2022 నవంబర్ 12న, టీజీపీఎస్సీ ద్వారా 110 పోస్టుల భర్తీకి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. కానీ ఈ జీఓ జారీ అయి దాదాపు మూడేళ్లు గడుస్తున్నా, ఇప్పటివరకు కనీసం నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు.

### ఇలాగైతే నాణ్యమైన టీచర్లు వచ్చేదెలా?

మేడ్చల్ (హైదరాబాద్‌లో నేరేడుమెట్), వరంగల్ డైట్ కళాశాలల్లో ఒక్క రెగ్యులర్? అధ్యాపకుడు కూడా లేరు. వరంగల్ డైట్‌కు, బీఈడీ కళాశాలలకు కలిపి ఆదిలాబాద్ డైట్‌కు చెందిన అధ్యాపకుడికి ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ బాధ్యతలు అప్పగించారు.రాష్ట్రంలో 10 ప్రభుత్వ డైట్ కళాశాలలు ఉండగా ఒక్క నిజామాబాద్?లో మాత్రమే రెగ్యులర్ ప్రిన్సిపల్ ఉన్నారు.డైట్ కళాశాలల్లో 1400 డీఈడీ సీట్లు ఉండగా 2022-23లో 1123 సీట్లు భర్తీ అవ్వగా, 2023-24లో 750, 2024-25లో 946 సీట్లు భర్తీ చేశారు.ప్రభుత్వ బోధనా విద్య కళాశాలలను పర్యవేక్షించే ఎస్‌సీఈఆర్‌టీలోనూ 26 ఆచార్యులు, అధ్యాపకుల పోస్టులకు 8 మందే పని చేస్తున్నారు.2018-19లో ఆసిఫాబాద్,హైదరాబాద్, రంగారెడ్డి, భూపాలపల్లి జిల్లాలకు ప్రభుత్వ బోధనా విద్య కళాశాలలను కేంద్రం మంజూరు చేసింది. భవనాలు కూడా పూర్తయ్యాయి. కానీ పోస్టులు కాకపోవడంతో ప్రవేశాలు జరగడం లేదు.

# లొంగిపోయిన 71 మంది మావోయిస్టులు

### - వారిపై లక్షల్లో రివార్డులు




**టి మీడియా,సెప్టెంబర్ 24,దంతెవాడ :** ఛత్తీస్‌గఢ్ బస్తర్‌లో మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దంతెవాడలో ఏకంగా 71 మంది నక్సలైట్లు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సల్స్‌ను తుదముట్టించేందుకు ప్రభుత్వం భారీ ఆపరేషన్ చేపట్టి, ఇప్పటికే తొమ్మిది మంది టాప్ కమాండర్లను హతమార్చిన విషయం తెలిసిందే.

### నక్సల్స్? ఇంకా చురుకుగానే ఉన్నారు

కేంద్ర హోంమంత్రి అమిత్?షా ఇంతకు ముందే నక్సల్స్‌తో చర్చలు జరిపేది లేదని తేల్చిచెప్పారు. నక్సల్స్ లొంగిపోవాలని లేకపోతే అంతం చేస్తామని గట్టిగా హెచ్చరించారు. దీంతో పోలీసులు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో కూంబింగ్ చేపట్టి భారీగా ఎన్?కౌంటర్లు చేయడం ప్రారంభించారు. ఇప్పటికే హయ్యస్ట్? రివార్డు ఉన్న 9 మంది నక్సల్స్?ను హతమార్చారు. దీంతో టాప్? కమాండర్? సుజాత ఇటీవలే లొంగిపోయారు. ఇప్పుడు (సెప్టెంబర్?) బస్తర్ నక్సల్ చరిత్రలోనే అతిపెద్ద లొంగుబాటు ఆపరేషన్ విజయవంతం అయ్యింది. దంతెవాడలో ఏకంగా 71 మంది నక్సలైట్లు ఒకేసారి లొంగిపోయారు. వారందరూ లోన్ వరరతు (ఇంటికి తిరిగి రండి) ప్రచారం ప్రభావంతో లొంగిపోయమని తెలిపారు. అయితే ఇంకా చాలా మంది నక్సలైట్లు బస్తర్?లో చురుకుగా ఉన్నారని సమాచారం.

### రూ.64 లక్షల రివార్డ్?

లొంగిపోయిన మావోయిస్టుల్లో రూ.64 లక్షల రివార్డు కలిగిన 30 మంది మావోయిస్టులు ఉన్నారని దంతెవాడ ఎస్పీ గౌరవ్? రాయ్ తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో 50 మంది పురుషులు, 21 మంది స్త్రీలు ఉన్నారని ఆయన చెప్పారు. వీరందరి తలలపై కూడా లక్షల రూపాయల మేర రివార్డులు ఉన్నాయి.లొంగిపోయిన మావోయిస్టులు రోడ్లు తవ్వడం, చెట్లు నరికివేయడం, మావోయిస్టు బ్యానర్లు, పోస్టర్లు, కరపత్రాలు పంచడం లాంటి అనేక ఘటనల్లో పాల్గొన్నారు. కొందరైతే పోలీసు స్టేషన్లపై, పోలీసులపై దాడి చేశారు కూడా!

### పునరావాసం

దంతెవాడ జిల్లాలో గత 19 నెలల్లో 461 మందికి పైగా మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 129 మంది తలలపై రివార్డులు కూడా ఉండడం గమనార్హం. ఇలా లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం కోసం ప్రభుత్వం రూ.50వేలు చొప్పున ఆర్థిక సాయం చేస్తుంది. అంతేకాదు వారికి ఛత్తీస్?గఢ్ ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తుంది. వ్యవసాయ భూములను కూడా కేటాయిస్తుంది.

# గజం లక్ష

## అసౌకర్యాలు సవాలక్ష

- భగాయత్ లేఅవుట్ వాసుల ఇబ్బందులు
- చిన్న వర్షాలకే చెరువులను తలపిస్తున్న రోడ్లు



3లో..

# రైతును రాజు చేయడమే లక్ష్యం

### మంత్రిపొంగులేటి శ్రీనివాసరెడ్డి

**టి మీడియా,సెప్టెంబర్ 24, ఖమ్మం:**

రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణ అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రివర్యులు, బుధవారం ఖమ్మం రూరల్ మండలం యం. వెంకటాయపాలెం గ్రామంలో 15 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 9 వేల 700 మెట్రిక్ టన్నుల శీతల గోదాముల నిర్మాణానికి జిల్లా కలెక్టర్, సిపి లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 10 సంవత్సరాల కాలంలో గత పాలకులు గిడ్డంగుల సామర్థ్యం 3 లక్షల మెట్రిక్ టన్నుల పెంచితే, మన ప్రజా ప్రభుత్వం 5 లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణ పనులు చేపట్టిందని, రాబోయే 3 సంవత్సరాలలో వీటిని పూర్తి చేస్తామని అన్నారు. గిడ్డంగుల సంస్థ ద్వారా గతంలో ఎన్నడు లేని విధంగా మొట్టమొదటిసారిగా జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్ గా కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, 9700 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో కోల్డ్ స్టోరేజ్ ను 15 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని, సంవత్సర కాలంలో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం పూర్తి చేసి, వాణిజ్య పంటలు పండించే రైతన్నలకు ప్రైవేటు కంటే అతి చౌకగా కోల్డ్ స్టోరేజ్ అందుబాటు లోకి తీసుకుని వస్తామని అన్నారు.రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయలు రైతుల రుణమాఫీ పూర్తి చేసామని, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతులను రాజు చేయడమే లక్ష్యంగా నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేస్తున్నా మని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల యూరియా సమస్య ఏర్పడితే ఢిల్లీలో రైతుల పక్షాన పోరాటం చేసి రైతులకు యూరియా సరఫరా చేసామని, రాబోయే వారం రోజులలో యూరియా సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, 11 లక్షల నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశామని తెలిపారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తే మన ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన అర్హులకు కూడా తదుపరి విడతల్లో తప్పని సరిగా ఇండ్లు మంజూరు చేస్తామని, మరో 3 సార్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నామని అన్నారు. అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్





అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 15 కోట్ల అంచనాతో చేపట్టిన కోల్డ్ స్టోరేజ్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరమని, కోల్డ్ స్టోరేజ్ కోసం అవసరమైన 10 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని, మంత్రి ఆదేశాల మేరకు కోల్డ్ స్టోరేజ్ కు డబుల్ లైన్ రోడ్డు అనుసంధానం చేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. కోల్డ్ స్టోరేజ్ నిర్మాణంతో స్థానికంగా రైతులకు మేలు జరుగుతుందని, ఉద్యానవన శాఖ పంటల ఉత్పత్తి పెరుగుతుందని, మిర్చి రైతులకు కూడా కోల్డ్ స్టోరేజ్ ఉపయోగ పడుతుందని అన్నారు. రైతులు కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం కానున్న నేపథ్యంలో పంటల మార్పిడి విధానం అమలు చేయాలని, లాభాదాయక పంటల సాగు వైపు దృష్టి సారించాలని అన్నారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ గిడ్డంగుల శాఖ ఆధ్వర్యంలో పెద్ద గోడౌన్ రైతులకు అందుబాటులోకి వచ్చి భవిష్యత్తులో రైతులు మార్కెట్లో పంట మంచి ధర సాధించేందుకు కోల్డ్ స్టోరేజ్ మంచి అవకాశం లభిస్తుందని అన్నారు. కోల్డ్ స్టోరేజ్ నిర్మాణంతో ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి బాటలు పడతాయని సిపి ఆకాంక్షించారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మాట్లాడుతూ స్థానిక రైతులకు ఉపయోగపడే విధంగా కార్పొరేషన్ చరిత్రలో మొట్టమొదటి సారిగా కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, దీనిని రైతులు పూర్తి స్థాయిలో ఉపయోగించు కోవాలని అన్నారు. మంత్రి సూచనల మేరకు రాష్ట్రంలో మరో 5 లక్షల టన్నుల గోదాములు నిర్మించి గిడ్డంగుల సంస్థ సామర్థ్యం 10 లక్షల టన్నులకు పెంచేందుకు కృషి చేస్తున్నామని, ఇప్పటికే మూడు లక్షల టన్నుల గోదాములు నిర్మాణానికి అవసరమైన స్థల కేటాయింపు జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఎండి కొర్ర లక్ష్మీ, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, పీఆర్ ఇఇ మహేష్ బాబు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, వివిధ శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంచే జారీ చేయనైనది.

# పెట్రోల్‌లో నీళ్లు కలిపి అమ్ముతారు

## ఫిర్యాదులు చేస్తున్నా స్పందన కరవు



**టీ మీడియా ,సెప్టెంబర్ 24, మెదక్? :** పెట్రోల్, డీజిల్‌లలో నీళ్లు వస్తుండడం వల్ల అటు డబ్బు రూపంలో, ఇటు వాహనాలు పాడైపోయి ఆర్థికంగా నష్టపోతున్నామని వాహనదారులు గగ్గోలు పెడుతున్నారు. వారం వ్యవధిలో రెండు సార్లు ఫిర్యాదు చేసినా సంబంధిత శాఖ అధికారులు కనీసం స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా మెదక్? జిల్లాలోని గవ్వలపల్లికి చెందిన ఓ మహిళ స్థానిక హిందుస్థాన్? పెట్రోలియం బంకులో తన స్కూటీలో పెట్రోల్ పోయించుకొన్నారు. స్టార్ట్ చేయబోతే బండి మొరాయించసాగింది. పక్కనే ఉన్న మెకానిక్ వద్దకు తీసుకెళ్లగా ట్యాంకులోని పెట్రోల్‌ను బయటకు తీసి ఓ సీసాలో పట్టాడు. కొద్దిసేపటికే సీసా అడుగుకు నీరు చేరడంతో అక్కడే నిరసన తెలిపారు. స్కూటీని బాగు చేయిస్తామని బంకు సిబ్బంది చెప్పడంతో ఆమె అక్కడి నుంచి వెనుదిరిగారు. చిన్నశంకరంపేట మండలం గవ్వలపల్లిలోని హెచ్‌పీ పెట్రోల్ బంకులో సూరారానికి చెందిన అనిల్ పెట్రోల్ కొట్టించుకుని అంబాజీపేటకు వెళ్లే సరికి వాహనం ఆగిపోయింది. పెట్రోల్‌ను సీసాలో పట్టి చూడగా అందులో నీళ్లు కనిపించాయి. ఈ విషయంపై బంకు నిర్వాహకులను నిలదీయగా వాహనాన్ని బాగు చేయిస్తామని నచ్చజెప్పారు. ఈ నెల 19న గజగట్లపల్లికి చెందిన రైతు బండారు యాదగిరి ట్రాక్టర్‌లో రూ.1000 డీజిల్ పోయించుకొని కొంత దూరం వెళ్లేసరికి ట్రాక్టర్ మొరాయించి ఆగిపోయింది. డీజిల్ ట్యాంకులో నీళ్లు కన్పించడంతో ట్రాక్టర్‌ను నేరుగా బంకు వద్దకు తీసుకెళ్లి నిర్వాహకులను నిలదీసినా నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారు.

### వాహనాలు పాడైతే రూ. లక్షల్లో నష్టం

వ్యవసాయానికి వినియోగించే వాహనాలు పాడైతే లక్షల్లోనష్టంవాటిల్లుతుందని బాధితులు వాపోయారు. వినియోగదారులందరికీ నష్టం కలిగించిన హెచ్?పీ పెట్రోల్? బంక్?ను వెంటనే సీజ్? చేయాలని డిమాండ్? చేశారు. నిర్వాహకులపై మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని నిరసన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించి, తమకు న్యాయం జరిగేలా చూడాలని వాహనదారులు కోరారు.

### పరిశీలించి చర్యలు తీసుకుంటాం

గవ్వలపల్లి బంకులో పెట్రోల్, డీజిల్‌లలో నీళ్లు వస్తున్నట్లుగా ఇప్పటి వరకు తమకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నిత్యానంద గౌడ్ తెలిపారు. బుధవారం తమ సిబ్బందిని సంబంధిత పెట్రోల్? బంక్?కు పంపి నమూనాలు సేకరిస్తామన్నారు. టెస్ట్?కు పంపి నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వాహనాలకు కలిగే నష్టాలు : ఇంజిన్ పనితీరుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పెట్రోల్లో నీరు కలవడం వల్ల ఇంజిన్ దెబ్బతినడంతో పాటు దాని సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. దీంతో ఇంజిన్ ఒక్కసారిగా ఆగిపోవడం వంటి సమస్యలు వస్తాయి. వాహనదారులకు నడపడం కష్టంగా మారొచ్చు. వాహనం నడుపుతున్నప్పుడు షేక్ అవ్వడం, పవర్ తక్కువగా అనిపించడం వంటివి జరుగుతాయి. నాణ్యత లేని ఇంధనం వాహనాల్లో వాడటం వల్ల ఎగ్జాస్ట్ ఉద్గారాలు పెరిగి ఇంజిన్‌కు తీవ్రమైన హాని కలుగుతుంది. పెట్రోల్? ట్యాంక్‌లో నీరు పేరుకుపోవడం వల్ల తుప్పు పట్టే అవకాశం కూడా ఉంది. నీరు కలిసిన పెట్రోల్?ను వాహనాల్లో వినియోగిస్తే మొత్తం వాహనానికే అన్ని రకాలుగా నష్టం కలుగుతుంది.



## మెర్వ రాజును సన్మానించిన బిజెపి నాయకులు

**టీ మీడియా ,సెప్టెంబర్ 24, అమరచింత** :భారతీయ జనతా పార్టీ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన అమరచింత మండల వాసి అయిన మేరువ రాజు ని మండల పార్టీ బిజెపి నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి డాక్టర్ మంగ లావణ్య, ప్రధాన కార్యదర్శులు వినోద్, మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు ఒగ్గు వెంకటేష్, కోశాధికారి సంబారి సత్యనారాయణ ,జిల్లా సీనియర్ నాయకులు నరాల నారాయణ , దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి, భూత్ అధ్యక్షులు క్యామ భరత్, గొల్ల శ్రీను, వేద విష్ణు, అరేందర్ రెడ్డి, తిరుమల సత్యనారాయణ, మంగలి జగ నాదం, ఒగ్గు రామలింగం, రాకేశ్ శెట్టి ,సాఖ వెంకటేష్ ,రఘురాం రెడ్డి, గోపి ఎంకంపల్లి శ్రీను, పోతు ప్రవీణ్ సివి మహేష్ నరాల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# వాహన కొనుగోళ్ల జాతర

## ఒక్కరోజే రూ.15.04 కోట్ల ఆదాయం



**టి మీడియా, సెప్టెంబర్ 24 ,హైదరాబాద్ బ్యూరో :** ఈనెల 22 వరకు కొత్త వాహనాలు కొనేందుకు ఎక్కువగా డబ్బులు ఖర్చు చేయాల్సి వచ్చేది. వాహన రకాన్ని బట్టి ధరలు అనేవి మారుతూ ఉండేవి. ఇది వాహన కొనుగోలుదారుడికి భారంగా మారుతూ ఉండేది. వాహన ధరనే కాకుండా అదనంగా జీఎస్టీని కూడా చెల్లించేవారు. అది కొనుగోలుదారుడి నెత్తిమీద బండలా మారేది. కానీ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్?లను సోమవారం(ఈనెల 22) నుంచి తగ్గించడంతో వాహనాలు ధరలు భారీగా తగ్గాయి. దీంతో కొనుగోలుదారులు కొత్త వాహనాలను కొనేందుకు మొగ్గు చూపుతున్నారు. దీంతో నవరాత్రుల్లోనే సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అసలైన పండగ వచ్చినట్లు అయింది. ఈ క్రమంలో దసరాకు కొత్త వాహనం కొనాలనుకునేవారి కల కూడా నెరవేరుతుంది. జీఎస్టీ తగ్గించడంతో ఆటోమొబైల్? పరిశ్రమతో పాటు రవాణాశాఖలో కొత్త ఉత్సాహం నెలకొంది. తగ్గిన జీఎస్టీ రేట్లు సోమవారం నుంచి అమల్లోకి రావడంతో కొత్త వాహనాల కొనుగోలుదారులతో వాహన షోరూంలు కలకలలాడుతూ ఉన్నాయి. ఒకరకంగా చెప్పాలంటే పండగ సందడి నెలకొంది. ఈనెల 22న ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 3,126 కొత్త వాహనాల కొనుగోళ్లు, తాత్కాలిక రిజిస్ట్రేషన్లు జరిగాయంటేనే వాహనాల కొనుగోళ్ల జోష్? ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. గతేడాది సరిగ్గా 22వ తేదీన వాహన కొనుగోళ్లు సంఖ్య 286 మాత్రమే ఉంది.

### జీఎస్టీ తగ్గింపుతో పెరిగిన వాహనాల కొనుగోళ్లు

జీఎస్టీ తగ్గింపుతో అన్ని రకాల వాహన కొనుగోళ్లు దాదాపు 11 రెట్లు మేర పెరిగాయి. ఈ పెరుగుదలతో షోరూంలు భారీగా ఆదాయాన్ని అర్జిస్తున్నాయి. బోసిపోయిన కొనుగోలు కేంద్రాలు కిటకిటలాడుతున్నాయి. సోమవారం ఒక్కరోజే రూ.15.04 కోట్ల ఆదాయం రాగా, గతేడాది సెప్టెంబరు 22న వచ్చిన ఆదాయం రూ. 97 లక్షలు మాత్రమే.

### భారీగా అమ్ముడవుతున్న కార్లు

జీఎస్టీ శ్లాబులు తగ్గింపుతో అన్ని రకాల వాహనాల కొనుగోలులో పన్ను భారం తగ్గింది. ఇది ముఖ్యంగా కార్లపై అధిక ప్రభావాన్ని చూపుతోంది. గతేడాది సెప్టెంబరు 22తో పోలిస్తే ద్విచక్ర వాహనాల అమ్మకాలు, తాత్కాలిక రిజిస్ట్రేషన్లు 7.6 రెట్లు పెరిగాయి. కార్ల పెరుగుదల ఏకంగా 24 రెట్లు ఉంది. ఏడాది చివరలో కొంటే అమ్మినప్పుడు మోడల్? ఇయర్? పేరుతో రీసేల్? మార్కెట్?లో తక్కువ విలువ అనేది పలుకుతుంది. అందుకే చాలా మంది కొత్త సంవత్సరం, కొత్త వాహనం అన్న భావనతో జనవరిలోనే వాహనాలను కొనేస్తున్నారు. కానీ ఇప్పుడు జీఎస్టీ తగ్గడంతో భారీ ఎత్తున కొనుగోళ్లు అనేవి జరుగుతున్నాయి. దసరా పండగ కూడా కొద్దిరోజుల్లో ఉండటంతో పండక్కి కొత్త వాహనం కొనాలనే హుషారు కొనుగోలుదార్లలో కనిపించి షోరూమ్?లకు క్యూ కడుతున్నారు. కొనుగోలు ప్రక్రియ పూర్తికాగానే అక్కడే తాత్కాలిక రిజిస్ట్రేషన్? పూర్తయిపోతుంది. ఇలా జీఎస్టీ తగ్గింపుతో వాహనాల కొనుగోళ్లు అనేవి ముందుముందు భారీగా ఉండనున్నాయనే సూచనలు కనిపిస్తున్నాయి.

## అంబేద్కర్ అక్రమాస్తులు

# రూ.వందల కోట్లు

### సస్పెన్షన్ వేటు వేసిన టీజీఎస్పీడీసీఎల్



**టి మీడియా, సెప్టెంబర్ 24,హైదరాబాద్ బ్యూరో :** ఆదాయానికి మించిన ఆస్తులను కూడబెట్టడంలో దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ(టీజీఎస్పీడీసీఎల్) ఏడీఈ ఇరుగు అంబేద్కర్ మాయాజాలం ఏసీబీ దర్యాప్తులో బహిర్గతమైంది. అవినీతి నిరోధక శాఖ దాడుల్లో ఒకే ఇంట్లో ఏకంగా రూ.2.18 కోట్ల నగదు చిక్కడం ద్వారా సంచలనం సృష్టించిన ఈ కేసులో ఏసీబీ లోతుగా దర్యాప్తు చేసింది.

### ఉమ్మడి రాష్ట్రంలో ఏఈగా ఉద్యోగం

టీజీఎస్పీడీసీఎల్‌లో ఉద్యోగంలో చేరిన తర్వాత అతడి ఆదాయాన్ని అదే సమయంలో కుటుంబ నిర్వహణకు అయిన వ్యయాన్ని లెక్కగట్టి ఆదాయానికి మించిన ఆస్తుల లెక్కను ఏసీబీ తేల్చింది. ఏసీబీ నివేదికలోని వివరాల మేరకు హుజూర్‌నగర్‌కు చెందిన ఇరుగు అంబేద్కర్ 1998లో ఏపీఎస్‌పీడీసీఎల్‌లో ఏఈగా ఉద్యోగంలో చేరారు. జీహెచ్‌ఎంసీ (గ్రేటర్? హైదరాబాద్? మున్సిపల్? కార్పొరేషన్?) పరిధిలో పలు ప్రాంతాల్లో ఏఈగా పనిచేసి ఏడీఈ(ఆపరేషన్స్)గా పదోన్నతి పొందారు. ఏసీబీకి చిక్కిన సమయంలో ఇబ్రహీంబాగ్ ఏడీఈగా పని చేస్తున్నారు. ఏడీఈగా ఉంటూనే 2023లో అంతార్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీని సూర్యాపేటలో స్థాపించారు. రూ.3 కోట్ల ఆథరైజ్డ్ క్యాపిటల్‌తో కంపెనీని స్థాపించడంతో పాటు ఆ కంపెనీకి డైరెక్టర్‌గా అంబేద్కర్ వ్యవహరించడం గమనార్హం. ఈ క్రమంలో అంబేద్కర్ ఉద్యోగంలో చేరిన నాటి నుంచి అతనితో పాటు తన కుటుంబసభ్యుల పేరిట పలు ఫ్లాట్లు, ఇళ్లు, ఓపెన్ ప్లాట్లు, వ్యవసాయ భూములను కొనుగోలు చేశారు. రిజిస్ట్రేషన్ దస్తావేజుల ప్రకారం మాత్రమే వాటి విలువ రూ.4,19,93,280గా లెక్కగట్టారు. ఉద్యోగంతో పాటు ఇతర మార్గాల ద్వారా అతడికి సమకూరిన ఆదాయం సుమారు రూ.3 కోట్లుగా ఉంది. అలాగే అతడి కుటుంబ వ్యయం దాదాపు రూ.1,93,25,000గా ఏసీబీ అధికారులు నిర్ధారించారు. ఈ లెక్కన అతడి ఆదాయంలో నుంచి వ్యయం పోను రూ.1,06,75,000 మిగులు మాత్రమే ఉండాలి. కానీ, అతడితోపాటు కుటుంబసభ్యుల పేరిట గుర్తించిన ఆస్తుల విలువ ఏకంగా రూ.4.19 కోట్లుగా తేలింది. దీన్నిబట్టి అతడు రూ.3,13,18,280 ఆదాయానికి మించిన ఆస్తులను కలిగి ఉన్నట్లు ఏసీబీ తేల్చింది. అతడితో పాటు కుటుంబ సభ్యుల పేరిట ఉన్న ఆస్తుల విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.వందల కోట్లలో ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**అంబేద్కర్‌పై సస్పెన్షన్ వేటు :** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టైన ఏడీఈ ఇరుగు అంబేద్కర్‌ను సస్పెండ్ చేసినట్లు టీజీఎస్పీడీసీఎల్ తెలిపింది. ఏసీబీ ఈ నెల 16న ఆయన, బినామీల నివాసాల్లో సోదాలు చేపట్టింది. దీంతో పెద్ద ఎత్తున స్థిరాస్తులను గుర్తించి అదే రోజు ఆయనను అరెస్టు చేసింది. ఈ మేరకు అధికారిక సమాచారం అందుకున్న టీజీఎస్పీడీసీఎల్ క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సోమవారం సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రకటించింది. ఏడీఈ అంబేద్కర్? అక్రమార్జను చూసి ఏసీబీ అధికారులే ఆశ్చర్యపోయారు. టీజీఎస్?పీడీసీఎల్ హైదరాబాద్ ఇబ్రహీంబాగ్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. అయితే అంబేద్కర్ అవినీతిపై వరుస ఫిర్యాదులు రావడంతో ఏసీబీ అధికారులు కొన్ని రోజులుగా ఆరా తీయడంతో ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహారం వెలుగుచూసింది. ఈ క్రమంలో ఈనెల 16 తెల్లవారుజామునే హైదరాబాద్‌తో పాటు ఉమ్మడి మెదక్, నల్గొండ జిల్లాల్లో పలు బృందాలు ఏకకాలంలో 10 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించాయి.

# విచారణ కోసం పిలిచి పోలీసులు కొట్టారు

- ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి
- ధర్నాలో ఎందుకు పాల్గొన్నావనే ప్రశ్నించాం: ఎస్ఐ



**టి మీడియా, సెప్టెంబర్ 24 ,దామరచర్ల:** ఓ కేసు విచారణ కోసం పోలీస్ స్టేషన్‌కు పిలిపించిన ఎస్ఐ తనను తీవ్రంగా కొట్టారని ఓ గిరిజన యువకుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈనెల 9న జరిగిన ఈ ఘటనపై బాధితుడు దానావత్ సాయిసిద్ధు తన కుటుంబసభ్యులు, గిరిజన నాయకులతో కలిసి మంగళవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. "నా స్వగ్రామం నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం కొత్తపేట తండాలో ఈనెల 2న జరిగిన ఓ వివాదంపై వాడపల్లి పోలీసస్టేషన్‌లో ఇరువర్గాలు ఫిర్యాదు చేసుకున్నాయి. దీని విచారణ కోసం ఈనెల 9న ఉదయం పోలీసులు మా ఇంటికి వచ్చారు. ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి స్టేషన్‌కు తీసుకురమ్మన్నారని చెప్పి నన్ను కులం పేరుతో దూషిస్తూ, చేతులతో కొడుతూ పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్లారు. ఈనెల 3న మిర్యాలగూడలో యూరియా కోసం జరిగిన ధర్నాలో ఎందుకు పాల్గొన్నావని కాళ్లు కట్టేసి కొట్టారు. ఈ దెబ్బల వల్ల నడవలేని స్థితిలో ఉన్న నాకు ట్యాబ్లెట్లు ఇచ్చి అదేరోజు సాయంత్రం మిర్యాలగూడ కోర్టులో హాజరుపరిచారు. నాపై పోలీస్ స్టేషన్‌లో జరిగిన హింస గురించి న్యాయమూర్తికి చెప్పాను. ఆయన నాకు రిమాండ్ విధించి, వైద్యపరీక్షలు చేయించాలని ఆదేశించారు. ఈ విషయమై నా భార్య భూమిక ఈనెల 15న ఎస్సీ, ఎస్టీ కమిషన్‌లో ఫిర్యాదుచేయగా, 22న బెయిల్ మంజూరు అయింది. విచారణ పేరుతో విచక్షణారహితంగా కొట్టి కులం పేరుతో దూషించిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి" అని సాయి సిద్ధు కోరాడు. గిరిజన యువకుడిపై ఎస్ఐ చేసిన దాడి అమానుషమని, ఎస్ఐపై చర్యలు తీసుకోని పక్షంలో ఆందోళన చేస్తామని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ప్రకాశ్‌నాయక్ హెచ్చరించారు. ఈ ఆరోపణలపై ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డిని ప్రశ్నించగా.. 'ఓ కేసు విచారణ నిమిత్తం సాయిసిద్ధును మొదట స్టేషన్‌కు పిలిపించినా రాలేదు. దీంతో 9న సిబ్బందిని పంపి స్టేషన్‌కు తీసుకొచ్చాం. విచారణకు ఎందుకు రాలేదని ప్రశ్నించాం. యూరియా కోసం ధర్నా చేసేందుకు మిర్యాలగూడకు వెళ్లానని చెప్పాడు. నీకు భూమి లేనప్పుడు యూరియాతో ఏం పని అని ప్రశ్నించామే తప్ప.. సాయిసిద్ధును కొట్టలేదు' అని ఎస్ఐ వివరణ ఇచ్చారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి 15 కోట్లు

**-కేటాయించిన మంత్రి**



**టీ మీడియా ,సెప్టెంబర్ 24 ,ఆత్మకూరు** :వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీకి 15 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికై కేటాయించడం జరిగింది. డ్రైనేజీలు, సీసీ రోడ్స్, రోడ్ వైండింగ్, పార్క్ ల అభివృద్ధి, చౌరస్తా, వై జంక్షన్ రోడ్ అభివృద్ధి కొరకు మున్సిపాలిటీల అభివృద్ధిపై మంత్రి వాకిటి శ్రీహరి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడని ఈ సందర్భంగా ఆత్మకూరు చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి, భట్టి విక్రమార్క ఉత్తంకుమార్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ రహమతుల్లా, మండల ప్రెసిడెంట్ పరమేష్, ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, సీనియర్ నాయకులు తులసి రాజ్, బంగారు భాస్కర్, గణేష్ మనీ వర్ధన్ రెడ్డి, రఫీ గాలి పంపు శీను మ్యాదరి శీను తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజీకి దానం



**టీ మీడియా, సెప్టెంబరు 24, పెబ్బేరు** :పెబ్బేరు మండలం వై శాఖపూర్ గ్రామానికి చెందిన రైతాంగ పోరాట సమితి అధ్యక్షుడు జక్కుల వెంకటయ్య తల్లి జక్కుల కిష్టమ్మ నాలుగవ సంస్మరణ దినం సందర్భంగా హైదరాబాద్ మియాపూర్ లోని తన నివాసంలో జన్మనిచ్చిన మాతృమూర్తిసంస్మరణ దినం కుటుంబ సభ్యులతో జరుపుకోవటం జరిగింది సెప్టెంబర్ 23 -2022 సంవత్సరంలో మా మాతృమూర్తి జక్కులకిష్టమ్మ మరణించింది ఆరోజు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాలకు పార్థివ దేహాన్ని దానం ఇచ్చి ఈరోజుతో మూడు సంవత్సరాలు అయిపోయి నాలుగవ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న అమ్మకు కుటుంబ సభ్యులు కన్నీటి నివాళులు అర్పిస్తూ జోహార్లు తెలిపారు

## దాశరథి రంగాచార్య సతీమణి కన్నుమూతలి



**టి మీడియా, సెప్టెంబర్ 24 ,హైదరాబాద్ బ్యూరో** :తెలుగు సాహిత్య దిగ్గజం దివంగత దాశరథి రంగాచార్య సతీమణి కమలమ్మ (92) కన్నుమూశారు. కొంతకాలంగా వయసు రీత్యా ఎదురయ్యే అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె మంగళవారం ఉదయం సికింద్రాబాద్‌లోని వెస్ట్ మారేడ్‌పల్లిలో గల సొంతింట్లో తుదిశ్వాస విడిచారు. కమలమ్మ మృతికి తెలంగాణ ప్రభుత్వ మాజీ సలహాదారుడు కేవీ రమణాచారి, కవి యాకూబ్‌తోపాటు పలువురు కవులు, రచయితలు, దాశరథి అభిమానులు సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రం వెస్ట్‌మారేడ్‌పల్లి శ్మశానవాటికలో ఆమె అంత్యక్రియలు పూర్తయ్యాయి.


## ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**టి మీడియా, సెప్టెంబర్ 24, పినపాక ప్రతినిధి:** అశ్వాపురం మండలంలోని 97 మంది లబ్ధిదారులకు బుధవారం పినపాక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ముందుగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు కార్యక్రమం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా నిర్మాణం చేయాలని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామ ని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, తహసిల్దార్ మనిధర్, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, ఎం పి ఓ ముత్యాలరావు, ఇతర మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి భారీగా నిధులు

**-మంజూరు చేయించిన ఎమ్మెల్యే**



**టీ మీడియా సెప్టెంబరు 24 పెబ్బేరు** :ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పెబ్బేరు మున్సిపాలిటీ అభివృద్దే ధ్యేయంగా నగర అభివృద్ధి సంస్థ ప్రత్యేక నిధుల నుండి 15 కోట్ల రూపాయలుమంజూరు చేయించడం జరిగిందని పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రెస్ క్లబ్ లో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ రాములు యాదవ్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లడించారు ఈ కార్యక్రమం లో వనపర్తి నియోజకవర్గం జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు గంధం రాజశేఖర్ మాజీ కౌన్సిలర్ అశ్విని సత్యాన్నారాయణ ఏఎంసి డైరెక్టర్ రామన్ గౌడ్ జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి జిల్లా ఎస్సీసెల్ మాజీ కోశాధికారి దుపం సర్వేష్ మండల నాయకులు దయాకర్ రెడ్డి మైనర్టీ నాయకులు షకీల్ యుగేందర్ రెడ్డి టౌన్ ఉపధ్యక్షులు సునీల్ కుమార్ వీరాస్వామి నాయుడు యువనాయకులు రణధీర్ రెడ్డి ఉత్తమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు వాయు గండం

**-30 వరకు భారీ వర్షాలు**



**టీ మీడియా , సెప్టెంబర్ 24, హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలు న్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. అల్పపీడనాల ప్రభావంతో రాష్ట్రంలో ఈ నెల 30 వరకు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ప్రస్తుతం కొనసాగుతున్న అల్పపీడనం 12 గంటల్లో బలహీనపడే అవకాశం ఉందని తెలిపింది. రేపు పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరొక్క అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ నెల 26 నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉందని తదుపరి ఈ వాయుగుండం దక్షిణ ఒడిస్సా ఉత్తరాంధ్ర కోస్తా తీరం ప్రాంతంలో ఈ నెల 27న తీరాన్ని దాటే అవకాశం ఉన్నట్లు ఒక ప్రకటనలో పేర్కొంది.

### పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ

ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఆదిలాబాద్ కొమరం భీం ఆసిఫాబాద్ మంచిర్యాల నిర్మల్ నిజామాబాద్ పెద్దపల్లి జయశంకర్ భూపాలపల్లి ములుగు భద్రాద్రి కొత్తగూడెం మహబూబాద్ వరంగల్ హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున.. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఎల్లుండి నిర్మల్ నిజామాబాద్ వికారాబాద్ సంగారెడ్డి మెదక్ కామారెడ్డి మహబూబ్నగర్ జిల్లాలకు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ కరీంనగర్ వరంగల్ మహబూబ్నగర్ హైదరాబాద్ తోపాటు రంగారెడ్డి భద్రాద్రి కొత్తగూడెం సిద్దిపేట యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

### వరదలో కొట్టుకుపోయిన ఆటో, ద్విచక్రవాహనాలు

గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు హైదరాబాద్ నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ వర్షాల కారణంగా రహదారులు జలమయం అవుతున్నాయి. రహదారిపై భారీగా వర్షపు నీరు చేరి వాహనదారుల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి వర్షపు నీరు చేరటంతో దీంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. వరద ప్రాంతాల్లో హైడ్రా, జీహెచ్?ఎంసీ సిబ్బంది సహాయ చర్యలు చేపట్టింది. ఈ నెల 22న కురిసిన వర్షాలకు బంజారాహిల్స్ రోడ్ నంబర్? 10లోని జారానగర్ కుంటను వరద ముంచెత్తింది. జారానగర్ కుంటలో పలు వాహనాలు కొట్టుకుపోయాయి. బంజారాహిల్స్ పరిధి హకీంపేటలో భారీగా వరద నీరు చేరింది. వరదలో ఆటో, ద్విచక్రవాహనాలు కొట్టుకుపోయాయి. వరద పోటెత్తడంతో వ్యాన్ డ్రైవర్ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొట్టుకుపోతున్న వ్యాన్‌ను అతి కష్టం మీద డ్రైవర్ బయటకు తెచ్చారు. బంజారాహిల్స్ పరిధి హకీంపేటలో వరద ధాటికి గోడ కుప్పకూలింది. హకీంపేటలో వరద ధాటికి విద్యుత్ స్తంభం నేలకూలింది.

## దుర్గా మాతను దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు



**టీ మీడియా సెప్టెంబరు 24 పెబ్బేర్** :దేవి నవరాత్రి ఉత్సవాల్లోభాగంగా పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని చిన్న చౌడేశ్వరి ఆలయ ప్రాంగణం లో ప్రతిష్టించిన దుర్గాదేవి అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారిని బుధవారం మూడవ రోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు దయాకర్ రెడ్డి ఎర్రం భగవంతు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కూస సతీష్



**టీ మీడియా , సెప్టెంబర్ 24, పెద్దపల్లి బ్యూరో** :కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఉషన్నపల్లె గ్రామంలోని దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కూస స్వాతి సతీష్ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని పాడిపంటలు పండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు దుర్గా దేవి అనుగ్రహం మా గ్రామం పై ఎల్లవేళలా ఉండాలని వారు వేడుకున్నారు ఈ కార్యక్రమంలో దుర్గామాత కమిటీ సభ్యులు మంద తిరుపతి మేడిద సంజీవరెడ్డి కూస రాజు దండ రామన్న ముస్కు శివరామకృష్ణ మేడిద సంపత్ ధరణి మణికంఠ చారి పెండ్లి రవి కిరణ్ ముస్కు సంపత్ రెడ్డి పెల్లి సాయికిరణ్ పొన్నాల సంతోష్ ముస్కు తిరుపతి జునుమల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు గ్రామంలోని ప్రజలకు ఎవరికి ఎలాంటి అవసరం ఉన్నా నేనున్నా మీకు అంటూ ఆపదలో అందరికి అండగా పేదవారికి పెద్దన్నగా ఉంటూ గ్రామంలోని అభివృద్ధికి సంబంధించిన సమావేశాలలో ముందుంటూ మా గ్రామ పంచాయతీ అభివృద్ధి జరగాలంటే ఏం చేస్తే బాగుంటుంది అని ఎల్లప్పుడూ ప్రజలకోసమే తపిస్తూ ఉండే మన సతీష్ గ్రామ ప్రజల కోరికల మేరకు రాజకీయ ప్రవేశం చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

# గజం లక్ష - అసౌకర్యాలు సవాలక్ష

- భగాయత్ లేఅవుట్ వాసుల ఇబ్బందులు
- చిన్న వర్షాలకే చెరువులను తలపిస్తున్న రోడ్లు

**టీ మీడియా , సెప్టెంబర్ 24, హైదరాబాద్ బ్యూరో:** మూసీ ఒడ్డున 400 ఎకరాల్లో హెచ్ఎండీఏ (హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ) అభివృద్ధి చేసిన ఉప్పల్ భగాయత్ లేఅవుట్‌లో సమస్యలు నివాసితులను పీడిస్తున్నాయి. హెచ్ఎండీఏ నిర్వహించిన వేలంలో గజం స్థలాన్ని రూ.లక్షకు పైగా విక్రయించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు లేఅవుట్ అప్పగింత ప్రక్రియ ఏళ్ల తరబడి కొనసాగుతుంది. ఇదిలా ఉండగా ఇక్కడ అభివృద్ధిని మాత్రం జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏలు పట్టించుకోవడం లేదు. నిధులివ్వకుండానే హెచ్ఎండీఏ తప్పుకొంది. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు, ఆస్తిపన్నును జీహెచ్ఎంసీ వసూలుచేస్తోంది. నిధుల్లేవంటూ జీహెచ్ఎంసీ పనులను చేపట్టడం లేదు. అందమైన లేఅవుట్ నేడు సమస్యలతో సతమవుతోంది. లేఅవుట్ ఫేస్-1,2లలో 3వేలకు పైగా కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. కనీస సౌకర్యాలు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫేస్-2లో మంచి నీటి సౌకర్యమూ లేకపోవడం పరిస్థితికి అద్ధం పడుతోంది. రోడ్లపై వెళ్లే పాదాచారులు,



వాహనదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**గో'దారులు'**

వర్షపు నీటిని బయటకు తరలించేందుకు వ్యవస్థ ఏర్పాటుచేయలేదు. ఫేస్-2లో చిన్న వర్షానికే రోడ్లన్నీ గోదారులుగా మారుతున్నాయి. దీంతో స్థానికులకు ఇబ్బందులు తప్పడంలేదు. ముఖ్యంగా డీమార్ట్, ఉప్పల్ ఐడీఏ, రామంతాపూర్ మార్గాలలో ఈ సమస్య తీవ్రంగా ఉంది. జలమండలి రూ.22 కోట్ల వ్యయంతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులు అస్తవ్యస్తంగానే ఉన్నాయి. ఉన్న రోడ్లు తవ్వేసి వదిలేయడంతో పరిస్థితి మరి అధ్వానంగా తయారయ్యింది. ఆయా విభాగాలకు సంబంధించిన అధికారులకు సమస్యలను విన్నవించిన పట్టించుకోవడం లేదని భగాయత్ లేఅవుట్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకల మధుసూదన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

**ఎస్టీపీ ఏదీ?**

లేఅవుట్‌లో మురుగునీటి కాలువనీటిని శుద్ధి చేసి మూసీలోకి వదిలే విధంగా మురుగు నీటి శుద్ధి కేంద్రం(ఎస్టీపీ) నిర్మించలేదు. నేరుగా మూసీలోకే మళ్లించి హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్?మెంట్ అథారిటీ చేతులు దులుపుకొంది.

**పడకేసిన పారిశుధ్యం**

ఇక్కడ పారిశుధ్య పనులను జీహెచ్ఎంసీ పర్యవేక్షిస్తోంది. ఇటీవలే 22 మందితో శానిటేషన్? పనులు చేపట్టింది. ఫేస్-1లోనే అరకొరగా సాగుతున్నాయి. ఫేస్-2లో ఎక్కడి చెత్తకుప్పలు అక్కడే దర్శనమిస్తున్నాయి. దీనివల్ల దోమల సమస్య తీవ్రంగా ఉంది. చెత్తకుప్పల వల్ల ఈగలు, దోమలు వ్యాప్తి చెంది రోగాలకు కారణమయ్యేందుకు అవకాశం ఉంది. అందువల్ల అధికారులు స్పందించి పరిస్థితిని చక్కదిద్దాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులకు ఇప్పటికే సమస్యలను విన్నవించినప్పటికీ పట్టించుకునే నాథుడే కరవయ్యాడని భగాయత్? లేఅవుట్? వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రోడ్లపై గుంతలు, మురుగునీటితో తప్పని తిప్పలు**

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఉప్పల్‌లో మాత్రం ఈ స్ఫూర్తి కానరావట్లేదు. భగాయత్ ప్రాంతంలో రోడ్లపై గుంతలు, మురుగు నీరు ఫలితంగా దోమల బెడద వీటితో స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు. ఇవన్నీ చాలవన్నట్లు కొంతమంది చెత్తాచెదారాన్ని రోడ్ల పక్కనే పడేస్తున్నారు. వీటిని పారిశుధ్య సిబ్బంది, అధికారులు పట్టించుకోకపోవడం వల్ల నిత్యం నరకం అనుభవిస్తున్నామని స్థానిక ప్రజలు వాపోతున్నారు. దోమల బెడదతో రోగాల బారిన పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

## సోషల్ మీడియాపై... నియంత్రణ అవసరం

**'- పిటిషన్ కొట్టేసిన హైకోర్టు**



**టి మీడియా,సెప్టెంబర్ 24,బెంగళూరు :** భారత ప్రభుత్వంపై ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు సంబంధించిన సోషల్ మీడియా ఎక్స్ దాఖలు చేసిన పిటిషన్?ను కర్ణాటక హైకోర్టు కొట్టివేసింది. కేంద్ర ప్రభుత్వం చట్టవిరుద్ధంగా కంటెంట్ను నియంత్రి స్తోందని, ఏకపక్షంగా సెన్సార్‌షిప్‌నకు పాల్పడుతోందని ఆరోపిస్తూ వేసిన పిటిషన్‌ను జస్టిస్ నాగప్రసన్న నేతృత్వంలోని బెంచ్ తిరస్కరించింది. సోషల్ మీడియాపై నియంత్రణ అవసరమని, ఈ వేదికలపై ప్రభుత్వ పర్యవేక్షణ లేకుండా నిర్వహించ డానికి అనుమతించబోమని తెలిపింది. భారత ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి సోషల్? మీడియా సంస్థలు పనిచేసేందుకు అనుమతి లేదని స్పష్టం చేసింది. దేశంలో కార్యకలాపాలు నిర్వహించే ప్రతి ఒక్క సంస్థ ఈ విషయాన్ని తెలుసుకోవాలని చెప్పింది. దేశంలోని చట్టాలను ఎక్స్ సంస్థ పాటించాల్సిందేనని ఆదేశించింది.

ఆర్టికల్ 19 ప్రకారం భావ ప్రకటన స్వేచ్ఛ కేవలం భారత పౌరులకు మాత్రమేనని, విదేశీ సంస్థలకు కాదని కర్ణాటక హైకోర్టు వెల్లడించింది. ఈ ఆర్టికల్? పౌరుల కేంద్రంగానే రూపొందించిందని గుర్తు చేసింది. అమెరికాలోని న్యాయవ్యవస్థను భారతీయ చట్టాల్లోకి అనుమతించలేరని తెలిపింది. ఎక్స్? సంస్థ అమెరికా చట్టాలను పాటిస్తుందని, కానీ భారత చట్టాలను అనుసరించేందుకు నిరాకరిస్తుందని పేర్కొంది. సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ నియంత్రణకు సంబంధించిన నిబంధనలు కూడా మార్పు చెందాల్సిన అవసరం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. భారత మార్కెట్?లను ఆట స్థలాలుగా పరిగణించలేమని, ఏ సోషల్? మీడియా వేదికైనా ఇక్కడి చట్టాల నుంచి మినహాయింపు పొందలేదని స్పష్టం చేసింది.కాగా, ఐటీ చట్టం, సహ్యోగ్ పోర్టల్ నిబంధనలు తమకున్న చట్టబద్ధమైన రక్షణలను ఉల్లంఘించేలా ఉన్నాయని, ఇది తమపై అనధికారికంగా సెన్సార్ చేయడం కిందికే వస్తుందని ఎక్స్ సంస్థ తన పిటిషన్‌లో ఆరోపించింది. ప్రభుత్వం ఐటీ చట్టంలోని సెక్షన్ 79(3)(%బి%)ని దుర్వినియోగం చేస్తోందని పిటిషన్?లో పేర్కొంది. ఐటీ చట్టం ప్రకారం బ్లాక్ చేసిన కంటెంట్‌ను తొలగించకపోతే, ఎక్స్ తన చట్టబద్ధమైన రక్షణ కోల్పోయే అవకాశం ఉంటుందని ప్రభుత్వం చెబుతోంది. అయితే ఈ సెక్షన్ కింద కంటెంట్ బ్లాక్ చేసే అధికారాన్ని ప్రభుత్వానికి ఇవ్వలేదని ఎక్స్ అంటుంది. సెక్షన్ 69%ూ%ని పక్కదారి పట్టించడానికి అధికారులు ఈ నిబంధనను దుర్వినియోగం చేస్తున్నారని వాదిస్తోంది. అదే సమయంలో సెక్షన్ 79(3)(%బి%) స్పష్టమైన నియమాలు, తనిఖీలు లేకుండా సమాచారాన్ని బ్లాక్ చేయడానికి అధికారులు అనుమతి ఇస్తున్నారని ఎక్స్? పిటిషన్‌లో ప్రస్తావించింది. ఇది విస్తృతమైన సెన్సార్‌షిప్‌నకు దారితీస్తోందని ఆరోపించింది. అయితే, దేశంలో అల్లర్లు, ఘర్షణలకు కారణమయ్యే పోస్టులు, పూర్తి వివరాలు లేకుండా సృష్టించిన ఖాతాలపై నియంత్రణ విధించేందుకు సెక్షన్ 69-ఎ ప్రకారం కేంద్రానికి అధికారం ఉంటుంది. మరోవైపు ఎక్స్? దాఖలు చేసిన దావాపై కేంద్ర ప్రభుత్వవర్గాల నుంచి స్పందన వచ్చింది. ప్రభుత్వం చట్టాన్ని అనుసరించి ముందుకెళ్తుందని, సోషల్ మీడియా సంస్థలు నిబంధనలు పాటించాల్సిందేనని వివరించాయి.

## ఇందిరమ్మ ఇంటి భూమి పూజలో కాంగ్రెస్ నాయకులు

**టీ మీడియా ,సెప్టెంబర్ 24,చిన్నంబావి:** మండలం అమ్మాయి పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సత్యం గౌడ్, కల్పనమ్మ, లు మాట్లాడుతూ పేదోడి సొంత ఇంటి కల నెరవేర్చినందుకు తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి మరియు మంత్రి జూపల్లి కృష్ణారావు, కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్పార్టీనాయకులు ప్రభు గౌడ్, మోహన్ రెడ్డి, ఆంజనేయులు, రామకృష్ణ, రాముడు, మహేష్, తదితరులు, పాల్గొన్నారు.



## అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన

**-ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు రాము**

**టీ మీడియా ,సెప్టెంబర్ 24 ,వనపర్తి బ్యూరో :** బుధవారం శ్రీ కన్యకా పరమేశ్వరి వనపర్తి ఆలయంలో బాల త్రిపుర సుందరి అవతారం అలంకరణ అమ్మవారు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బచ్చు రాము నవరాత్రుల దసరా సందర్భంగా అమ్మవారికి అభిషేకం కుంకుమార్చన ఉంటుంది వందల మంది కుంకుమార్చన లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు బచ్చు వెంకటేష్ మహిళా సంఘం అధ్యక్షురాలు పిన్నం వసంత పురిశెట్టి సురేష్ జాతీయ సేవా సంఘం అధ్యక్షులు పాల్గొనడం పెద్దవత్తనం ఆర్యవైశ్యుల పాల్గొనడం జరిగింది.



## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమం

**-పాత బజార్ ఆలయ కమిటీ సభ్యులు**

**టీ మీడియా సెప్టెంబర్ 24 వనపర్తి బ్యూరో :** బుధవారం పాత బజార్ లో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడోరోజు అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం 600 మందికి పైగా అన్నదానం చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ అమ్మవారి యొక్క మహిమలు మహిమానితమని అమ్మవారిని కొలిసిన వారికి కోరికలు తీరుతాయని భక్తులు విశ్వసించి ఈ యొక్క నవరాత్రుల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దాదాపుగా 30 మంది భవాని మాల స్వీకరించడం జరిగినది కావున పట్టణ ప్రజలు ప్రముఖులు ఈ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి యొక్క కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నాం . ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భవాని దీక్ష భక్తులు కాలనీవాసులు యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



## పోషణ మాసం కార్యక్రమంలో ప్రతిజ్ఞ



**టీ మీడియా ,సెప్టెంబర్ 24 ,వనపర్తి బ్యూరో:** పోషణ మాసంలో భాగంగా బుధవారం ప్రతిజ్ఞ చేయించి పిఎస్ లెవెల్ లో అంగన్వాడీ లెవెల్ ను పోషన మాసం ప్రోగ్రాం చేయడం జరిగింది. మెడికల్ ఆఫీసర్ మెడికల్ సూపర్వైజర్ ఎఎన్ఎమ్స్ ఆశాలు, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీ బాలింతలు పాల్గొనడం జరిగింది. పోషణ మాస ప్రోగ్రాం కార్యక్రమంలో గాంధీనగర్ అంగన్వాడి టీచర్ జ్యోతి, విజయభారతి, లక్ష్మి అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.




## పర్యావరణ ప్రేమికుడు జ్ఞానేశ్వర్ నిరాహార దీక్ష

**టీ మీడియా, సెప్టెంబర్ 24, మేడ్చల్:** గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని దోమడుగు గ్రామంలోని నల్లచెరువులో హెటెరో పరిశ్రమ రసాయన జలాలను వదులుతున్నందుకు నిరసనగా, పర్యావరణ ప్రేమికుడు జ్ఞానేశ్వర్ నిరాహార దీక్షకు దిగారు. కలుషిత జలాలు స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ, అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆరోపించారు. నిరాహార దీక్ష చేస్తున్న జ్ఞానేశ్వర్ను పోలీసులు పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు కూడా పాల్గొన్నారు.

## వనమహోత్సవ కార్యక్రమం

**టీ మీడియా, సెప్టెంబర్ 24, మేడ్చల్:** మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని బుధవారం దుండిగల్ మున్సిపల్ పరిధిలోనీ అన్ని వార్డుల యందు హోమ్ స్టేటెడ్ మొక్కలను ఇంటింటికీ మహిళా గ్రూపు సభ్యులచే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, మహిళా గ్రూప్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు




# రైల్వే ఉద్యోగులకు బంపర్ ఆఫర్

**-కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం**

**టి మీడియా,సెప్టెంబర్ 24, ఢిల్లీ బ్యూరో :**



దీపావళి ముందు కేంద్ర మంత్రివర్గం గుడ్‌న్యూస్ ప్రకటించింది. రైల్వే ఉద్యోగులకు ఒక ప్రధాన బహుమతిని ఇచ్చింది . బుధవారం (సెప్టెంబర్ 24)న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర కేబినెట్, 10.91 లక్షలకు పైగా రైల్వే ఉద్యోగులకు 78 రోజుల బోనస్‌గా రూ. 1,865.68 కోట్ల చెల్లింపును ఆమోదించింది.రైల్వే ఉద్యోగులకు బంపర్ ఆఫర్ ప్రకటించిన మోదీ సర్కార్.. కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం..!దీపావళి ముందు కేంద్ర మంత్రివర్గం గుడ్‌న్యూస్ ప్రకటించింది. రైల్వే ఉద్యోగులకు ఒక ప్రధాన బహుమతిని ఇచ్చింది . బుధవారం (సెప్టెంబర్ 24)న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర కేబినెట్, 10.91 లక్షలకు పైగా రైల్వే ఉద్యోగులకు 78 రోజుల బోనస్‌గా రూ. 1,865.68 కోట్ల చెల్లింపును ఆమోదించింది. ఈ బోనస్‌ను దీపావళికి ముందు రైల్వే ఉద్యోగులకు చెల్లిస్తామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ డబ్బును ట్రాక్ మెయింటెనెన్స్ చేసేవారితోపాటు, లోకో పైలట్లు, ట్రాక్ మేనేజర్లు (గార్డ్స్), స్టేషన్ మాస్టర్లు, సూపర్‌వైజర్లు, టెక్నీషియన్లు, టెక్నీషియన్ హెల్పర్లు, పాయింట్‌మెన్ , రైల్వే మంత్రిత్వ శాఖ ఉద్యోగులు, ఇతర గ్రూప్ సి ఉద్యోగులకు చెల్లిస్తారు.అలాగే, పలు కీలక అంశాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

బీహార్‌లోని భక్తియార్‌పూర్ -రాజ్‌గిర్ -తిలైయా రైల్వే లైన్‌ను రూ. 2,192 కోట్లతో డబుల్ లేనింగ్ చేయడానికి మోదీ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. బీహార్‌లోని సాహిబ్‌గంజ్-అరెరాజ్-బెట్టియా విభాగంలో హైబ్రిడ్ యాన్యుటీ కర్వ్ నిర్మాణానికి కూడా ఆమోదం లభించింది. మొత్తం ప్రాజెక్టు పొడవు 78.942 కిలోమీటర్లు. రూ 3,822.31 కోట్లు వ్యయంతో ఈ ప్రాజెక్ట్ చేపట్టనున్నారు.అలాగే, పలు కీలక అంశాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వివరంచారు. బీహార్‌లోని భక్తియార్‌పూర్ - రాజ్‌గిర్ - తిలయ్యా రైల్వే లైన్‌ను రూ. 2,192 కోట్లతో డబ్లింగ్ చేయడానికి మోదీ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇప్పటివరకు ఇది ఒకే లైన్, దీని సామర్థ్యాన్ని పరిమితం చేసింది. డబ్లింగ్ దీని సామర్థ్యాన్ని పెంచుతుంది. రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకారం, ఈ లైన్ 104 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. ఇది బీహార్‌లోని నాలుగు జిల్లాలను కవర్ చేస్తుంది. దీని వలన రాజ్‌గిర్ (శాంతి స్థూపం), నలంద, పావాపురి మొదలైన ప్రధాన గమ్యస్థానాలకు రైలు సేవలు మెరుగుపడతాయి. దేశవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షిస్తాయి. ఇది గయ-నవాడ జిల్లాలకు కనెక్టివిటీని కూడా పెంచుతుంది. బీహార్‌లోని సాహిబ్‌గంజ్-అరెరాజ్-బెట్టయా విభాగంలో హైబ్రిడ్ యాన్యుటీ టర్న్ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్ట్ మొత్తం పొడవు 78.942 కిలోమీటర్లు, దీని వ్యయం రూ. 3,822.31 కోట్లు.నౌకానిర్మాణం, సముద్ర ఆర్థిక సహాయం, దేశీయ సామర్థ్యాన్ని ప్రోత్సహించడానికి రూ. 69,725 కోట్ల ప్యాకేజీని ఆమోదించారు. ఇందులో నాలుగు భాగాలు ఉన్నాయి. నౌకానిర్మాణ ఆర్థిక సహాయ పథకం, సముద్ర అభివృద్ధి నిధి, నౌకానిర్మాణ అభివృద్ధి పథకం, చట్టపరమైన, విధాన, ప్రక్రియ సంస్కరణలు. ఇక కేంద్ర మంత్రివర్గ సమావేశం వైద్య విద్యార్థులకు గణనీయమైన ప్రోత్సాహాన్ని అందించింది. 5,000 కొత్త పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ సీట్లకు ఆమోదం లభించింది. అదనంగా, 5,023 కొత్త మెడిసన్ సీట్లకు కూడా ఆమోదం లభించింది.

## కృష్ణదేవరావు, ఆరుద్ర దేవా రావును సన్మానించిన డాక్టర్ సతీష్ యాదవ్

**టీ మీడియా సెప్టెంబర్ 24 వనపర్తి బ్యూరో :** బుధవారం రాజా గారి బంగ్లాలో శరన్నవరాత్రి మూడవ రోజు పూజలో పాల్గొన్న వనపర్తి జిల్లా అఖిలపక్ష ఐక్యవేదిక వేదిక. పూజ తరువాత రాజా కృష్ణదేవరావును ఆయన కుమారుడు ఆరుద్ర దేవా రావు ను సన్మానించిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్. రాజావారు మాట్లాడు తూ సేవా రంగంలో డాక్టర్ తెచ్చుకున్న సతీష్ యాదవ్ పాత బస్టాండ్ రీఓపెనింగ్ కొరకు ఎనలేని కృషి చేశారనీ. అలాగే పాలిటెక్నిక్ భవనానికి మరమ్మత్తుల కోసం హైదరాబాదు వరకు వెళ్లి చీఫ్ సెక్రటరీ, విద్య, ఫైనాన్స్ సెక్రటరీలను కలసి వినతి పత్రం సమర్పించి ఫండ్స్ రిలీజ్ కొరకు కృషి చేశారనీ. ఆయనను అభినందించారు.సతీష్ యాదవ్ మాట్లాడుతూ పాత బస్టాండ్ కొరకు మాకు సహకరించిన రాజావారు వనపర్తి అభివృద్ధికి కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, కొత్త గొల్ల శంకర్,గౌనికాడి యాదయ్య బొడ్డుపల్లి సతీష్, గంధం భరత్, శివకుమార్, నాగరాజు, రామస్వామి సుధాకర్ చారి మల్లిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందించిన మంత్రి అడ్లూరి

**టీ మీడియా,సెప్టెంబర్ 23,ఎండపల్లి:** ముంజంపల్లి గ్రామంలో అర్హులైనా 29మంది లబ్దిదారులకు ప్రొసిడింగ్ అందించిన ఎస్సి ఎస్టీ మైనార్టీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.ముంజంపల్లి గ్రామ లబ్ది దారులు 15,మందికి మారేడుపల్లి లబ్ది దారులు 15,మంది కి మంత్రి చేతులమీదుగా అందించారు.ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల అభివృద్దె ధ్యేయంగా పనిచేస్తుందని సంక్షేమ పథకాలుఅందించడం లో ముందడుగులోఉంటుందని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు డబుల్ బెడ్రూమ్ లు అందించడం లోవిఫలమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శైలందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మెన్ గుండేటి గోపిక జితేందర్ రెడ్డి రెడ్డి,కోటి లింగాల గుడి చైర్మెన్ రమేష్,గాజుల విజయి,గెల్లు శ్రీనివాస్,వ్యవసాయ అధికారి కామల్ల మహేష్,పాలకుర్తి ఎంపీడీఓ, అధికారులు మహిళలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జూరాలకు భారీ వరద..

**-40 గేట్లు ఎత్తివేత**



**టీ మీడియా ,సెప్టెంబర్ 24, ఆత్మకూరు:** మహబూబ్ నగర్ జిల్లా జూరాల ప్రాజెక్టుకు వరద గంట గంటకు భారీగా పెరుగుతూనే ఉంది. దీంతో కృష్ణమ్మ నది ఉగ్రరూపంతో ఉరకలేస్తుంది.ఎగువన కురుస్తున్న భారీ వర్షలకు ఆల్మట్టి, నారాయణ పూర్ ప్రాజెక్ట్ ల నుండి 2 లక్షల 87 వేల క్యూసెక్కుల వరద జూరాలకు వరద వచ్చి చేరుతోంది. జూరాల ప్రాజెక్ట్ 40 గేట్లు ఎత్తివేసి 3 లక్షల 3 వేల 393 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. శ్రీశైలం వైపు కృష్ణమ్మ పరవళ్ల తొక్కుతూ ప్రవహిస్తోంది, జూరాల పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా, ప్రస్తుత నేటి సామర్థ్యం 8.184 టీఎంసీలు పూర్తిస్థాయి నీటి మట్టం 318.516 మీటర్లు గాను, ప్రస్తుత నీటిమట్టం 317. 780 మీటర్లు ఉంది. ఎగువ జూరాల జల విద్యుత్ కేంద్రంలో 6 యూనిట్స్ లో 234 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి. దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రంలో 6 యూనిట్స్ లో 240 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి. నది తీరా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నదివైపు వెళ్లొద్దని పోలీసులు అధికారులుసూచించారు.

## రాష్ట్ర హోదా కోసం లేహ్‌లో ఆందోళనలు

**నలుగురు మృతి, మరో 30మందికి గాయాలు**



**టి మీడియా,సెప్టెంబర్ 24, లద్దాఖ్? :** లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ లేహ్ నగరంలో చేపట్టిన నిరసనలు హింసకు దారి తీశాయి. ఆందోళనకారులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఘర్షణల్లో నలుగురు మరణించారు. మరో 30 మందికి గాయాలైనట్లు అధికారులు తెలిపారు. అయితే, పోలీసులు జరిపిన కాల్పుల్లోనే నలుగురు యువకులు మృతిచెందారని ఆందోళనకారులు ఆరోపించారు. గాయపడిన వారి సంఖ్య ఎక్కువ ఉందని వివరించారు.లద్దాఖ్‌కు రాష్ట్ర హోదాతోపాటు ఆరో షెడ్యూల్ పొడిగింపు డిమాండ్ చేస్తూ స్థానికంగా కొంతకాలంగా స్థానికంగా నిరసనలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సెప్టెంబర్ 10 నుంచి దాదాపు 15మంది ఆమరణ దీక్షకు దిగారు. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమించడంతో వారిని సెప్టెంబర్ 23 సాయంత్రం ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలోనే లద్దాఖ్ అపెక్స్ బాడీ యువజన విభాగం తాజా నిరసనలకు పిలుపునిచ్చింది. దీంతో లేహ్ నగరంలో అనేక మంది వీధుల్లోకి వచ్చి ఆందోళన చేపట్టారు. వీరిని చెదరగొట్టేందుకు వచ్చిన భద్రతా దళాలపై నిరసనకారులు రాళ్లు రువ్వారు. స్థానిక బీజేపీ కార్యాలయానికి, పోలీసు వాహనాలకు నిప్పు పెట్టడంతో ఒక్కసారిగా పరిస్థితులు హింసాత్మకంగా మారాయి. వీటిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించిన పోలీసులు ఫైరింగ్ చేసి లేహ్ జిల్లాలో నిషేధాజ్ఞలు విధించారు.

**వాంగ్‌చుక్ విచారం**

మరోవైపు లేహ్‌లో నెలకొన్న హింసపై పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శాంతియుతంగా చేపట్టిన నిరసనలు ఎలాంటి ఫలితాలు ఇవ్వకపోవడంతోనే యువత నిస్పృహ చెందారని అభిప్రాయపడ్డారు. ఇవే తాజా ఘటనలకు దారితీశాయన్న ఆయన, పలువురు యువకులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు.

**యువత స్వంతంగా చేపట్టలేదు**

ఈ ఆందోళనలు యువత స్వంతంగా చేపట్టలేదు ఉద్దేశపూర్వకంగానే చేస్తున్నారు. సోనమ్? వాంగ్?చుక్? లాంటి స్వార్థ ప్రయోజనాల కోసం పాటుపడే వారికోసం లద్దాఖ్ యువత ఉద్యమం చేస్తున్నారు. ఏబీఎల్?, కేడీఏ లేవనెత్తిన అంశాలపై చర్చించేందుకు హైపవర్ కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్? 6న కేంద్రం ఓ మీటింగ్?ను ఏర్పాటు చేసింది. కొత్తగా హెచ్?పీసీ సభ్యులను చేర్చుకోవాలని ఏబీఎల్? చేసిన డిమాండ్?కు కేంద్రం అంగీకరించింది. కొందరు దీనిని ముందుగా సెప్టెంబర్? 25-26 తేదీల్లో చేపట్టాలని కోరారు. కేంద్రం చర్చలకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే ఇదే విషయమై జూలై 25న చర్చించాం. చర్చలకు సిద్ధమని ప్రకటించినా హింసకు ఉసిగొల్పారు. అరబ్? తరహా నిరసనలు లద్దాఖ్?లో చేపట్టాలని సోనమ్? వాంగ్?చుక్? ఇప్పటికే హింట్ ఇచ్చారు. ఇటీవలె నేపాల్?లో జరిగిన జెన్ జెడ్? ఆందోళనలను బ్లూ ప్రింట్?గా చూపించారు. ఆయన స్వార్థ ప్రయోజనాల కోసం ఈ వేదికను వాంగ్? చుక్? వాడుకుంటున్నారు. రాళ్లు రువ్వడం, బంద్?లు, విధ్వంసం సృష్టించాలని చెప్పేలా కాంగ్రెస్? నాయకులు ప్రకటనలు ఇచ్చారు. ఇదంతా స్వార్థ, రాజకీయ ప్రయోజనాల కోసం చేపట్టిన కుట్ర."